

# సమాంతర ఛాయలు

మువ్వా శ్రీనివాసరావు కవిత్వం

ముప్పా శ్రీనివాసరావు కవిత్వం



సాహితీమిత్రులు

ఖమ్మం

# సమాంతర ఛాయలు




**SAMANTHARA CHAYALU**

A Collection of Poems **Muvva Srinivasa Rao**

*First Edition* : 6th February 2013

*Cover Painting :* GIRIDHAR GOWD

*Cover Design :* A. GIRIDHAR

*Published by :* **SAHITI MITRULU,** Khammam
**R. Sitarama Rao** 6-2-46/H, Jammibanda, Cheruvu Bazar,
Khammam - 507 001, Cell : 98665 63519

*For Copies* :
**Muvva Srinivasa Rao,** Flat No. 103, Srijana Apartments,
Street No. 1, Bank Colony
Khammam, Cell : 99480 99900. kranthisrinivasarao@gmail.com

**Prajasakti Book House,** Chikkadapally, Hyd,
and its branches in A.P.

**Navodaya Publishers**, Karl Marx Road, Vijayawada - 2,
Ph. 0866 2573500

**Navodaya Book House**, Kachiguda, Hyderabad,

*e book : www.kinige.com*

*Printed at :* **Sri Sri Printers**, VIJAYAWADA - 520 002,
Cell : 9490 634849

₹ : **200** $ : **10**



# సమాంతర ఛాయలిలా.....


| | | | |
|---|---|---|---|
| | కవిత్వం మాట్లాడుతుంది | మువ్వా శ్రీనివాసరావు | 11 |
| 1. | 1975...ఓ పోరాటగాథ | | 15 |
| 2. | మహా నగరం | | 18 |
| 3. | క్షతగాత్రం | | 20 |
| 4. | ఇన్ సోమ్నియా | | 22 |
| 5. | దారితప్పిన కన్ను | | 25 |
| 6. | అదిశ | | 28 |
| 7. | అంతా....లెక్కే | | 30 |
| 8. | దేహ మాళిగలు | | 32 |
| 9. | మధ్య పర్వం | | 35 |
| 10. | సిరాపాల అమ్మ | | 37 |
| 11. | చీకటి దీపం | | 39 |
| 12. | దొరసానుడు | | 41 |
| 13. | ఆవలి తీరం | | 44 |
| 14. | నేలదీపం | | 47 |
| 15. | నేనూ... అతనావిడ నీడా...!! | | 50 |
| 16. | పరిచయం | | 52 |
| 17. | సొంత ఇంట్లో పరాయి | | 54 |
| 18. | క్షమించకు తల్లీ !! | | 56 |
| 19. | వెతల తోరణాలు | | 57 |
| 20. | పడక నడక | | 59 |
| 21. | ఉమ్మనీటి కన్నీరు | | 60 |
| 22. | అప్పటి వైపుకు | | 62 |
| 23. | దయ్యాల మాణిక్యమ్మ | | 65 |











| | | |
|---|---|---|
| 24. | జతలేని జంట | 68 |
| 25. | కాలుతున్న పసితనం | 70 |
| 26. | ప్రపంచీకరణ | 72 |
| 27. | కరప్టెడ్ సాఫ్ట్ వేర్ | 74 |
| 28. | గెలుపంతా ఆమెదే...!! | 76 |
| 29. | పశ్చాత్తాపం | 79 |
| 30. | గీతా సారం | 81 |
| 31. | నాతో ఓసౌండ్ షేడ్ | 83 |
| 32. | క్రాంతి | 84 |
| 33. | సూర్యుణ్ణి పొయ్యిలో పెడదాం | 86 |
| 34. | మహా గురువు | 88 |
| 35. | నిండు మనసు | 91 |
| 36. | విద్యార్థి శుల్కం | 92 |
| 37. | దళారీ | 93 |
| 38. | లక్షింపేట ఉరఫ్ ఖైర్లాండీ | 95 |
| 39. | అతీతం | 97 |
| 40. | మట్టిదారం | 98 |
| 41. | జర జాగ్రత్త మిత్రమా ! | 101 |
| 42. | చందమామా చందమామా | 102 |
| 43. | వారధి | 105 |
| 44. | కన్నీటి సాగు | 107 |
| 45. | ప్రోపబిలిటీ | 109 |
| 46. | అన్వేషణ | 112 |
| 47. | డెడ్ ఎండ్ | 114 |
| 48. | రోడ్ల గొణుగుడు | 115 |
| 49. | ఓ... ప్రకటన.. | 118 |






| | | |
|---|---|---|
| 50. | ఆకలి.... కౌలత | 120 |
| 51. | నాన్న కళ్ళు | 123 |
| 52. | 360 డిగ్రీలు | 125 |
| 53. | అనిత్యం | 127 |
| 54. | ఖాళీ పాళీ | 128 |
| 55. | అమ్మమ్మ | 130 |
| 56. | తలపూలు | 134 |
| 57. | ధనాత్మకం | 136 |
| 58. | చంద్రునిపై పాద ముద్ర | 138 |
| 59. | భ్రమణ చలనం | 140 |
| 60. | అనంతం | 142 |
| 61. | **N** కౌంటర్ | 144 |
| 62. | చేతగాని తనం | 146 |
| 63. | ఎదురుచూపు | 148 |
| 64. | నెలరాని రోజు | 149 |
| 65. | శూన్యం | 152 |
| 66. | జారిపోయిన క్షణాలు | 154 |
| 67. | అటూ ఇటూ | 156 |
| 68. | కిటికీ | 157 |
| 69. | వై...మి | 158 |
| 70. | జెండర్లెస్ నుడికారం | 160 |
| 71. | స్లీపింగ్ విత్ ఎనిమీ | 163 |
| 72. | జారుడు బండ | 165 |
| 73. | రాచకీయం | 167 |
| 74. | గ్లోబలూరు | 169 |
| 75. | మిరు మిట్లు | 172 |







76. జీవన వికృతి 174

77. ఫైర్ బాక్స్ 176

78. లోపలి మరకలు 178

79. మిథ్య 180

80. గాజుపూల కంపు 182

81. పాతబడి ? 185

82. థింగ్ ఇన్ ఇట్‌సెల్ఫ్ 188

83. పోస్టు మార్టం 191

84. లాకప్‌డెత్ 194

85. పేచీ 196

86. పారేసుకున్న మనిషి 198

87. లాల్ లాల్ పగడండీ 200

88. మూలమలుపు 203

89. పరువు హత్య 206

90. ఆకుపచ్చ కన్నీరు 208

91. ప్రయాణం 210

92. తొమ్మిదో నంబర్ మైలురాయి 212

93. పగిలిపోయిన మొహం 214

Get inside the picture : వొక సామాజికుడి బాహ్య స్వగతం – అఫ్సర్ 216

సెపియా చాయ ! – అరుణ్‌సాగర్ 227

సమాంతర ఛాయాగ్రాహకుడు – కవి యాకూబ్ 233

*eligiac introrse* – ప్రసేన్ 240

'క్రాంతి' దర్శనం – కె. ఆనందాచారి 246

ప్రవాహాలకి ముందు.... – బి.వి.వి. ప్రసాద్ 253

మూలాల దిశగా ముప్పా కవిత్వం – ఖాదర్ మొహియుద్దీన్ 257

కవీ... కామ్రేడ్... కవిత్వం. – సీతారాం 261






# కవిత్వం మాట్లాడుతుంది...

కొంచెం చిన్నప్పుడు...చాలా పెద్దవకముందు రవ్వంత అల్లరి చిల్లరగానే ఉండేవాడిని. లోకం గురించి పెద్దగా తెలియదు....లోకం గురించి అంతా తెలుసనుకోకూడదని కూడా తెలియదు. నామీద కొందరు మాస్టార్ల ప్రభావం విపరీతంగా పడింది. గంగాధరరావు మాస్టారి వల్ల పుస్తకాలు చదవడం అలవాటయింది. పూర్ణచందరరావుగారు పాఠశాలలో దీపిక, ప్రతిధ్వని పేర్లతో రెండు ఇన్‌హవుజ్ మాగజయిన్స్ నడిపేవారు. వీటిలో ఏదో ఒకటి రాసేవాడిని. బహుశా నా కవితాప్రస్థానం మొదటి అడుగులు అవే. పులిచర్ల వసంతం మాస్టారు ఛందోబద్ధ పద్యాలు రాసేవారు. కంద పద్యం రాయడం చాలా కష్టం అని ఆయన అనడం అనేకసార్లు విన్నాను. ఎందుకు కష్టమో చూద్దాం అనిపించింది. కందం రాసే ప్రయత్నం చేసీచేసీ చివరకు చాలా రాసాను. వసంతం మాస్టారు రేడియో సమస్యా పూరణం కోసం నాతో ఓ పద్యం రాయించారు.. ప్రసాదరావుగారు నా పద్యాలలో మంచీ చెడులను విశ్లేషించేవారు. ఎలా రాయాలో ఎలా రాయకూడదో వివరించేవారు. గంగాధరం మాస్టారి దగ్గర ఏది చదవాలో ఏది చదవకూడదో తెలియకుండానే చాలా పుస్తకాలు చదివాను. సాహిత్య పిపాస ప్రధమ అంకం ఇదే. కవిత్వం మీది ప్రేమ శ్రీశ్రీని చదివించింది. అసలు కవిత్వం అంటే శ్రీశ్రీయే నన్న బలమైన అభిప్రాయం ఏర్పడ్డ సమయంలోనే కల్లూరు కళాశాలలో ఓ సభకు ఆయన వస్తున్నాడని తెలిసి ఉత్సాహంగా అక్కడికి చేరుకున్నాను. శ్రీశ్రీని చూడడం, ఆయనను వినడం ఒక గొప్ప అనుభూతి. ఆయన ప్రసంగం నిజంగా ఓ ఉద్వేగ శిఖరం. ఆయన మాట ఓ ఉత్ప్రేరకం. ఆర్టిస్టువి కావాలన్నా, సైంటిస్టువి కావాలన్నా ముందు నువు కమ్యూనిస్టువి





కావాలి అని శ్రీశ్రీ ఆ సభలో అన్న మాటలు నన్ను ఆలోచింపచేసాయి.

కమ్యూనిజం మీద దృష్టి పెట్టా. విద్యార్థి సంఘంలో చేరా. ఇక అక్కడినుంచి అన్నీ ఉద్యమాలే.

మార్క్సిజం నాకు సమాజాన్ని చూడడం నేర్పింది.

ఇంత జరుగుతున్నా శ్రీశ్రీతో అంతర్గత అనుబంధం తెగిపోలేదు. ఆయన్ను చదువుతూనే ఉన్నా. ఆయన కొటేషన్లు నాలిక చివర్నే ఉండేవి. ఓ రెండు దశాబ్దాల తరువాత ఎందుకో విద్యార్థులకు శ్రీశ్రీని పరిచయం చేయాల్సిన అవసరం ఉందనిపించింది. కెరీరిజం, యాసిడ్ దాడులు, ఆత్మహత్యలు, పిచ్చి ప్రేమలూ యువతను తప్పుదారి పట్టిస్తున్నాయనిపించింది. కనుక శ్రీశ్రీని విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా కొంత మార్పుతేగలనని నమ్మాను. అందుకే శ్రీశ్రీ శతజయంతి ఉత్సవాలను నిర్వహించే ఆలోచనను కొండపల్లి పావన్ ఆత్మీయ ఆశీర్వాదాలతో ఫెమా మిత్రులమంతా కలిసి చేసాం. చాలా మంది ఎందుకీ ప్రయత్నం అన్నారు. ఇంకొందరేమో శ్రీశ్రీయే ఎందుకు అన్నారు. ఇంకా చాలా చాలా అనకూడనివి కూడా అన్నారు. నా పట్టుదల మరింత గట్టిపడింది. అనుకున్న దానికంటే ఎక్కువే చేసాం. జిల్లా వ్యాప్తంగా 27 సభలను నిర్వహించాం. పదహారేళ్లనుంచి ఇరవై రెండేళ్ల పిల్లలు దాదాపు ఓ అరవై వేల మందికి శ్రీశ్రీ కవిత్వాన్ని పరిచయం చేసే ప్రయత్నం జరిగింది. మా ప్రయత్నం సఫలమైందనడానికి ఆ తరువాత ఖమ్మంలో ఏర్పాటు చేసిన బుక్ ఎగ్జిబిషన్‌లో మహాప్రస్థానం పుస్తకం అత్యధిక ప్రతులు అమ్ముడుపోవడం. అక్కడే కవిత్వం గురించి రాయమని పెట్టిన పోటీలో ఎక్కువ మంది పిల్లలు శ్రీశ్రీ గురించి రాయడం సాక్ష్యంగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఖమ్మం పట్టణ శివార్లలో శ్రీశ్రీ కంచు విగ్రహాన్ని ప్రతిష్టించాం. ఈ క్రమంలో అనేక మంది కవుల పరిచయం, కవిత్వ చర్చలు, పిల్లల ఉత్సాహం నాలో నిద్రాణంగా ఉన్న కవిని తట్టి లేపినట్టున్నాయి. సాయంకాలం వేళ సాహిత్య చర్చలూ, ఎక్కడెక్కడో మారుమూల జరిగే సాహిత్య సమావేశాలలో పాల్గొనడం, కవులూ

కథకులతో కాలక్షేపంగానే అయినా సీరియస్ విషయాలు మాట్లాడుకోవడం నిజంగా ఓ అద్భుతం. అప్పటి నుంచి నేను నెట్‌లో ఫెంటో ప్రక్రియలో చిన్న చిన్న కవితలు రాయడం మొదలు పెట్టా. కవి యాకూబ్ అడ్మిన్‌గా ఉన్న కవిసంగమం నెట్‌గ్రూపులో సభ్యుడినయ్యా. కవిత్వం కొంత విరివిగానే రాసా. ఒక దశలో కవిత్వం రాయడం తప్ప వేరే పనులేవీ చేయలేదు. దాదాపుగా రోజుకో కవిత రాసా. కవిసంగమం మిత్రులు నన్ను ప్రోత్సహించారు.

ముఖ్యంగా సీతారాం ప్రోత్సాహం ఉత్సాహం పెంచింది. ఆ కవితలన్నీ పుస్తకంగా వస్తే బావుంటుందని సీతారాం, ప్రసేన్ సూచించారు. అందుకు ఫెమా మిత్రులు పూనుకున్నారు. దాని ప్రతిరూపమే ఈ పుస్తకం. ఒక్క ముక్కలో చెప్పాలంటే శ్రీశ్రీ ఆరాధనలోంచి, కమ్యూనిజం నేర్పిన సారం లోంచి వచ్చిన కవితలివి...తూనిక మీరే వేయండిక..

**– మువ్వా శ్రీనివాసరావు**









# 1975...ఓ పోరాటగాథ

**మా** వూరి మర్రి చెట్టుమీద
అర్ధరాత్రి
మందారం పూసిందని
ఖాకీలు కాలువల్లా ప్రవహించాయి

తుపాకీ గొట్టాలు
తూరుపు మొక్కలను పసిగట్టాయి
తెల్లవార్లూ
లాఠీలూ ఎముకలూ
మాట్లాడుకొంటూనే వున్నాయి

సగం వూరు నిద్రపోకుండా
ఆ పైశాచిక భాషను అనువదిస్తూనే వుంది
తల్లి పేగును మాత్రం
తప్పుడు తర్జుమాలతో వోదారుస్తూనే వుంది
సూరీడు పదోసారి పరామర్శిస్తున్నప్పుడు
వూరంతా కలిసి ధర్మంగా వేసిన
చర్మం మూటలకు
కన్నీళ్ళతో
కాపడం పెట్టుకుని కాపాడుకుంది.





రోజంతా పారే చీకటి వరదల్లో
కళ్ళ నిద్రంతా
కొట్టుకుపోతూనే వుంది

ఎవడో చేసే వీరణం మోతలకు
మరెవడిదో వీపు వాతలు తేలుతూనే వుంది
నెత్తుటి నదులు నలుదిక్కులా
పోటెత్తుతూనే ఉన్నాయి
పోలీసు పాలనలో
వూరు పొలిమేర మరచి చానా కాలమయ్యింది
జతగాని కోసం
రోజూ ఎదురు చూపులే
మిగులుతున్నాయి
నా లేగ కళ్ళకు

ఆ రోజు  నేనెప్పటికీ మరచిపోలేను
హఠాత్తుగా ఎదురయిన బియ్యాబానీ
సకల జీవులను తాకి పలకరించే
షిరిడీ సాయిలా

కాలం దింపిన మేకులతో
శిలువ వేసిన ఏసుక్రీస్తులా

అందరిలానే నన్నూ చూసి
నేనెవరో తెలియనట్లు తప్పుకున్నాడు
చుట్టూ మూగిన చిన్న పిల్లలతో





**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1465**

* * *